## శ్రీశైలం మనదే.. నంద్యాల జిల్లాలోనే ఉంటుంది

**– రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల హాస్పటల్,ఆగష్టు 29, ప్రభాతవార్త:**
రాయలసీమ అందులోని శ్రీశైలం మనదే...నంద్యాల జిల్లాలోనే శ్రీశైలం ఉంటుంది అపోహాలు నమ్మవద్దని రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూర్ స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రి కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త యం.వి.రమణారెడ్డి, మరియు టిడిపి మండల అధ్యక్షుడు తూము విశ్వనాథ్‌రెడ్డి, విహెచ్‌పి జిల్లా ప్రచార కార్యదర్శి లెజెండ్ శ్రీనూసులు, సీనియర్ న్యాయవాది బాలస్వామి, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గోవిందునాయుడు, బీసీ,ఎస్సీ.ఎస్టీ,మైనార్టీ విద్యార్థియువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంకిరి రామచంద్రుడు, సామాజిక కార్యకర్తలు నవీన్‌కుమార్, సురేష్,చైతన్య మంత్రిని కలిసి శ్రీశైలం నంద్యాల జిల్లాలోనే ఉండేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. కర్నూలు, నంద్యాల జిల్లా ప్రజలు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా వారసత్వ సంపద ప్రజల ఆస్తి,సెంట్‌మెంట్‌తో కూడుకున్న శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యతతో సేవ్ శ్రీశైలం ప్రచారంలో మీకు విన్నవిస్తున్నామన్నారు. తిరుపతి, మంత్రాలయం క్షేత్రాలను కాపాడుకున్న స్పూర్థితోనే మళ్ళీ శ్రీశైలంను కాపాడుకుందామని వారు పిలుపు నిచ్చారు. ఈ సంధర్భంగా మంత్రి స్పంధిస్తూగత వైసిపి పాలనలో కొత్త జిల్లా ఏర్పాటు సక్రమంగా జరగలేదని, వాటిని సరిచేసి పరిపాలన సౌలభ్యం కోసం మరో ఆరు కొత్త జిల్లాలు ఏర్పాటుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని, కొత్త జిల్లాల



ఏర్పాటుకు ప్రజాభిప్రాయం తీసుకోవాలని త్రిసభ్య మంత్రి వర్గ ఉప సంఘంను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసి అవసరమైన నివేదిక ప్రభుత్వానికి అంధించాలని ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు.

## భూ సర్వే పనులను వేగవంతం చేయండి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య**

**కోడుమూరు,ఆగష్టు 29, ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న భూ సర్వే పనులను వేగ వంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ఆదేశించారు. శుక్రవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ పరిధిలో ప్రభుత్వ భూముల సర్వే పనులను ఆమె పరిశీంచారు. ఈ సందర్భంగా జె.సి మాటా ్లడారు. భూ రీసర్వే కార్యక్రమాలను వేగవంతం కావడం లేదని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్యాలకుర్తిలో ఎన్ని ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూములు ఉన్నాయో వాటిని వేరు వేరుగా గుర్తించాలని ఆదేశించారు. ఈ రీసర్వేలో భాగంగా చేపట్టిన సర్వేలో ప్యాలకుర్తిలో 402 సర్వే నెంబర్‌లో 3.90 ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించారు. జె.సి వెంట కర్నూలు ఆర్డీవో కిదారి సందీప్‌కుమార్,కోడుమూరు తాహాశీల్దార్ నాగరాజు, జిల్లా సర్వేయర్లు మున్నికన్నన్, విజయకుమారి, డివిజన్ సర్వేయర్ సుజాత,మండల సర్వేయర్ ఈశ్వర్,గ్రామ సర్వేయర్ కె.వరలక్ష్మి, ఆర్.ఐ అశోక్,విఆర్వోలు చంద్ర,హరిక్రిష్ణ,ఎంపిటీసీ సందప్ప, అధికార పార్టీ నాయకులు వెంకటేష్,రైతులు ఎం.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లి విక్రయాలు.. సక్రమంగా జరుపండి

**: రైతులకు నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి..**

**: నాణ్యత పేరుతో ధరలు తగ్గించవద్దు ట్రేడర్లకు జిల్లా కలెక్టర్ సూచన**







**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
రైతులకు నష్టం జరక్కుండా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.. శుక్రవారం ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తో కలిసి జిల్లా కలెక్టర్ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించారు.. ఉల్లి విక్రయాలపై రైతులతో మాట్లాడి, అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉల్లి రైతులతో మాట్లాడారు.. ఉల్లి నాణ్యతను పరిశీలించారు.. పంట దిగుబడి ఎంత వచ్చింది, గత సంవత్సరం ఎంత రేట్ వచ్చింది, ఈ ఏడాది ఎలా ఉంది అని రైతులతో ఆరా తీశారు..వర్షాల వల్ల పంట దెబ్బ తినిందని, రేట్ చాలా తక్కువగా ఉందని రైతులు కలెక్టర్ కు వివరించారు.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని కలెక్టర్ రైతులకు చెప్పారు.. అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ కు ఎంత పరిమాణంలో ఉల్లి వస్తోంది, ఎంతమంది లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు, అమ్మకాల వివరాల గురించి అధికారులతో ఆరా తీశారు..రైతులకు ప్రయోజనం కలిగేలా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరగాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.. లైసెన్స్ కలిగిన వ్యాపారులతో కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. రైతు బజార్లలో కూడా ఉల్లి కొనుగోలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ కమిటీ సెక్రటరీని ఆదేశించారు. వ్యాపారులు నాణ్యత పేరుతో మరీ తక్కువ ధరకు కొంటే ఎలా అని కలెక్టర్ వ్యాపారులను ప్రశ్నించారు.. మహారాష్ట్ర ఉల్లి చాలా ఉండటం వల్ల, వర్షాల వల్ల నాణ్యత లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం లేదని వ్యాపారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు..ఉల్లి నాణ్యతను పరిశీలించామని, కొంత బాగానే ఉందని, నాణ్యత పేరుతో 4 రూపాయలకు, 5 రూపాయలకు కొంటే ఎలా అని కలెక్టర్ ట్రేడర్లను ప్రశ్నించారు..ధరల విషయంలో సహేతుకంగా వ్యవహరించాలని కలెక్టర్ వ్యాపారులకు సూచించారు. రైతులు ఉల్లిని లేట్ ఖరీఫ్ లో సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.. కోడుమూరు లో ఉల్లి విక్రయాలు జరిగేలా మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు ను ఆదేశించారు.. గతంలోనే ఈ అంశంపై చర్చించి, ప్రతిపాదనలు పంపాలని సూచించమని, వెంటనే ఎస్టిమేట్స్ వేయించి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సి బెళగల్, కోడుమూరు, గూడూరు తదితర మండలాల రైతులకు దూరం తగ్గి, ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని మార్కెట్ యార్డ్ లో పనులు నెమ్మదిగా సాగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడం ఏంటని మార్కెటింగ్ ఎడిని ప్రశ్నించారు..జాప్యం లేకుండా పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ అజ్మత్ బీ, మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, హార్టికల్చర్ ఏడి రామాంజనేయులు,మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి, ఆర్డీవో సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతా వాళ్ల ఇష్టం..!

**: సిబ్బంది వచ్చినప్పుడే పనులు చేయించుకోవాలి.**

**: సమయపాలన పాటించడంలో సచివాల సిబ్బంది విఫలం.**

**ఆదోని రూరల్ ఆగస్టు 29 ప్రభాతవార్త :**
ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ వార్డు సచివాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజా సమస్యలను సచివాలయ సిబ్బంది పరిష్కరిస్తారని సచివాల దగ్గరకి వెళితే సచివాలయ సిబ్బంది సమయానికి సచివాలయంలో అందుబాటులో లేకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు సచివాలయాలు చుట్టూ తిరుగుతూ సచివాలయ సిబ్బంది కోసం ప్రజలు పనులు నిమిత్తం వదులుకొని సచివాల సిబ్బంది కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. వివరాల్లోకెళితే మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలోని సచివాలయంలో ఉన్నది కొందరే సచివాలయ సిబ్బంది ఐతే దానికి తోడు ఉన్న ఆ సచివాలయ సిబ్బంది కూడా సమయపాలన పాటించకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. శుక్రవారం రోజు అయితే సచివాలయంలో 11 గంటల దాటిన కూడా ఒక్క సచివాల సిబ్బంది కూడా రాకపోవడంతో సచివాలయంలో పనుల కోసం వచ్చిన ప్రజలు వెను తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ విధంగా సచివాలయ అధికారులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏదేమైనాప్పటికీ మండల స్థాయి అధికారులు సచివాలయాలపై దృష్టి సాధించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు




## పెండింగ్ అర్జీల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు

**- జిల్లాలో ఇప్పటివరకు 41247 వినతుల స్వీకరణ..**
**38862 వినతులకు పరిష్కారం : జిల్లా కలెక్టర్**



**నంద్యాల టెక్కె, 29 ఆగస్టు, ప్రభాతవార్త:**
పీజీఆర్ఎస్ పెండింగ్ అర్జీల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ కంట్రోల్ రూమ్ నందు జిల్లా కల్టెకర్ రాజకుమారి పీజీఆర్ఎస్ అర్జీలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు అర్జీదారుడు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 41247 వినతులు స్వీకరించగా అందులో 38862 వినతులను పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించడం జరిగింది. కాగా ప్రజావినతులకు సరైన సమాధానాలు ఇవ్వని గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ఉన్న 230మంది అధికారులకు మోమోలు జారీ చేసి 13403వినతులను వారి పైఅధికారులు రీఓపెన్ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూం నందు ప్రజా ఫిర్యాదులను ఏవిధంగా పరిష్కరిస్తున్నారో స్వయంగా పరిశీలించడం జరిగింది. అర్జీదారుడు సంతృప్తి చెందాడా లేదా అని వారి నుండి అభిప్రాయంను సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని సంబంధిత అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నంద్యాల జిల్లాను మొదటిస్థానంలో నిలపాలన్నారు. ఈకార్యక్రమంలో పీజీఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తల మధ్య.. నిమజ్జనం..!

**: సాయంత్రం నాలుగు గంటల నుంచి జరుగుతున్న వాగ్వాదం**

**: రాత్రి 9 అయిన ఎస్సీ కాలనీ నుంచి కదలని గణేష్ విగ్రహాలు**

**: పంతం తగ్గని ఇరు వర్గాలు.. భారీగా మోహరించిన పోలీసులు**

**: ఆర్డిఓ నాగజ్యోతి మాట్లాడినా..తగ్గని వైనం**





**వెలుగోడు ఆగస్టు 29 ప్రభాతవార్త :**
వెలుగోడు పట్టణంలో శుక్రవారం జరుగుతున్న నిమర్జనం ఎస్సీ కాలనీలో వాగ్వాదాల మధ్య సాయంత్రం నాలుగు నుంచి తొమ్మిదేనా కదలని గణేష్ విగ్రహాలు. ఎస్సీ కాలనీలోని మారెమ్మ గుడి, సి.ఎస్.ఐ చర్చి ఎప్పుడు వచ్చిన సమయంలో డ్రమ్స్ కొట్టకుండా వెళ్లేవారు. కానీ డ్రమ్స్ కొట్టాలని వావ్వాదాలు చోటుచేసుకుంది. ఈ సందర్భంగా డీఎస్పీ రామాంజి నాయక్,సిఏలు సురేష్ రెడ్డి కృష్ణయ్య తాసిల్దారు శ్రీనివాస గౌడ్, ఆర్డిఓ నాగజ్యోతి ఎంత చెప్పినా పంతాలు విడవలేదు. మాట్లాడే సమయంలో అల్లరి మొకలు చర్చ కిడికి అద్దాలపై వాళ్లు వేశారు. అలాగే చర్చి కాంపౌండ్ లో బాణాసంచా కాల్చి వేయడంతో ఉద్రిత్వ వాతావరణం అరుపులు కేతులతో మారు మోగింది. విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లడంతో భారీ బందోబస్తు కూడిన పోలీస్ బెటాలియన్ వెలుగోడుకు పంపించారు. ఎస్సీ వర్గీయులు ఎలాంటి డప్పులు లేకుండా పోవడానికి మాకు అభ్యంతరం లేదని చెప్పడం జరిగింది. డప్పులు మోగిస్తే పంపడం జరగదు అన్నారు. రాత్రి 9 అయిన విగ్రహాలను నిమర్జనం కావడంతో గ్రామస్తులలో భయాందోళన నెలకుంది. ఎంత చెప్తున్నా ఇరువురుగాల వారు పంతం తగ్గించడం లేదు. ఇలా ఉండగా కొన్ని విగ్రహాలను నిమర్జనం కావడంతో గ్రామస్తులు భయాందోళన నెలకొంది.

## డిఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన కేంద్రాన్ని.. సందర్శించిన జిల్లా కలెక్టర్

**కర్నూలు విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్తః**
మెగా డిఎస్సీ-2025 ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 3 కేంద్రాల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుండగా శ్రీనివాస్ బిఈడి కళాశాల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శుక్రవారం సందర్శించారు. ఈకేంద్రంలో 218 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల ధృవీకరణ జరుగుతున్న నేపధ్యంలో వెరిఫికేషన్ బృందాలతో ఆయన మాట్లాడారు. శుక్రవారం హాజరయ్యేందుకు కాల్‌లెటర్స్ అందుకున్న వాళ్లు హాజరవుతున్నారని సర్టిఫికెట్ల పరిశీలనకు సంబంధించి ఏరోజుకారోజు వ్యక్తిగత లాగిన్లలో సమాచారం అందుతుందని ఏ కేంద్రానికి హాజరుకావాలనే వివరాలతో కూడిన సమాచారం అందుతుందని ఏ కేంద్రానికి



హాజరుకావాలనే వివరాలతో కూడిన సమాచారం అధారంగా అభ్యర్థులు హాజరుకానున్నారని డిఈవో శ్యామూల్ పాల్ వివరించారు. సాంకేతికపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వసతులు ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వర్ సమస్యలు పునరావృతం కాకుండా నిరంతర విద్యుత్ సౌకర్యంతో హైఫై ఇంటర్నెట్‌తో నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు ఎక్కడ ఇబ్బందులు పడడానికి వీలులేదని దానికి తగ్గట్టు ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు. జాప్యం కాకుండా ధృవీకరణ పత్రాల పరిశీలన వేగవంతం చేయాలని అధికారులను అదేశించారు. కలెక్టర్‌తో పాటు రాష్ట్ర విద్యాశాఖాధికారులు టి అబ్రహాం, ప్రతాపరెడ్డి, కడప ప్రాంతీయ సంచాలకులు కె శ్యామ్యూల్, డిఈవో శ్యామ్యూల్‌పాల్, నంద్యాల డిఈవో జనార్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బై..బై..గణేశా..!



**ఎమ్మిగనూరు ఆగష్టు 29, ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా మూడవ రోజు శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవాన్ని, వినాయక ఉత్సవ కమిటీలు, ప్రతిమలఏర్పాటుతో కార్యక్రమాన్ని వైభవో పేతంగా నిర్వహించారు. ఏకదంతుడికి ఉదయాన్నే నైవేద్యాలు సమర్పించి, అర్చకులు పూజలు నిర్వహించి, భక్తులకు దర్శన భాగ్యాన్ని కలిగించారు. భక్తులు కాయ, కర్పూరాలు సమర్పించి, అర్చకుల నుండి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులు ఏర్పాటు చేసుకున్న ట్రాక్టర్లు, టాటా ఏసీలు, మినీ లారీలలో స్వామి వారి ప్రతిమలను ఉంచి, నిమజ్జన ఉత్సవం నిర్వహించగా, నిమజ్జనానికి తరలుతున్న స్వామికి నివాసాల ప్రజలు కాయ కర్పూరాలు సమర్పించారు. దారి పొడుగునా యువత రంగులు చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల మోతలకు అడుగులేస్తూ, చిందులు వేశారు. దారి పొడుగునా కోలా హలం, డప్పులకు భక్తుల అడుగులు ఎంతగానో అలరించాయి. గణపయ్య మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు కలశం తో స్వామి వారి ఊరేగింపు లో పాల్గొన్నారు. మహిళలు నృత్యాలు పలువురి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎల్లెల్సీ కాలువ నందు గణపయ్య లను నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తితో భక్తులు నిర్వహించారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# ప్రశాంతంగా ముగిసిన.. వినాయక నిమర్జన వేడుకలు

**: భారీ పోలీసు బందో బస్తు నడుమ నిమర్జన ఉత్సవాలు**







**ఆత్మకూరు,ఆగష్టు29,ప్రభాతవార్త:**
వినాయక పండుగ పర్వదినాని పురస్కరించుకోని భక్తాదులు 3వ రోజు గణనాధుడి నిమర్జనానికి బయలు దేరారు. శుక్రవారం పట్టణంలోని అమ్మవారిశాల నుంచి మొదటి విగ్రహానికి ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతి, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, అర్బన్ సిఐ రాము, తహశీల్దార్ రత్నరాధికతో పాటు ఆలయ కమిటి సభ్యులు పలువురు అధికారుల పర్యవేక్షణలో నిమర్జన ఉత్సవ కార్యక్రమాని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచి డ్రోన్ కెమెరా ద్వారా ఎప్పటికప్పుడు నిమర్జన వేడుకలకు పర్యవేక్షణ చేశారు. తిక్కయ్యస్వామి దర్గా సమీపంలో అన్ని కులమతలకు అతితంగా సంప్రదాయ పండుగలు నిర్వహించుకునే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమర్జన వేడుకల్లో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమైన ఊరేగింపు వరుస క్రమంలో గణనాధులు బయలు దేరారు. రాజావీది, గొల్లపేట, అంభభవానీ, తోటగేరి, కిషన్ సింగ్‌వీది, అర్బన్ కాలనీ, ఏకలవ్యనగర్, గరీబ్‌నగర్, శివప్రీయ నగర్, కప్పలకుంట, శ్రీరామ్ నగర్‌తో పాటు పలు కాలనీల నుంచి వినాయక విగ్రహాలను పోలీసులు బందో బస్తు నడుమ నిర్వహించారు. సంప్రదాయ పండుగలను కలసి మెలసి చేసుకునే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు రావడానికి గణేష్ నిమర్జన వేడుకలే ఉదహారన అని తెలిపారు. చిన్నారులు, మహిళలు, వ్యాపార రంగాల ప్రముఖులు, రాజకీయ నాయకులు, యువతి యువకులు, ఉద్యోగులు, పలువురు అధిక సంఖ్యలో తరలి వచ్చి గణనాధుడి ఆశీస్సులను పొందరు. ఉత్సవ వేడుకలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు పర్యవేక్షణ కొనసాగించారు. ఆత్మకూరులో నిమర్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసి పోవడంతో అధికారులు, వినాయక విగ్రహా కమిటి నిర్వహకులు, భక్తులు, ప్రజలు హర్మం వ్యక్తం చేశారు.

# ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలి..

**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో ఉల్లి ధర పూర్తిగా పడిపోయిందని ఒక కిలో ఐదు రూపాయల ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక కేజీ 12 రూపాయల ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు బజారులు ఇప్పుడు ఒక కిలో ఉల్లి రిటైల్ మార్కెట్లో 25 రూపాయల ప్రకారం అమ్ముతున్నారు. కనీసం ఒక కింటం ..3000 ప్రకారం ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం జిల్లా కార్యదర్శి పిప్పన్న గౌడ ఒక ప్రకటనలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉల్లి రైతుల సమస్య పరిష్కారం కోసం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ల్లికి ఒక ఎకరానికి పెట్టుబడి 1 లక్ష 50 వేల రూపాయలు అవుతుంది ఉల్లి పంటకు పెట్టుబడి ఎక్కువ రసానికి ఎరువులు, వాహనాల బాడుగలు, డీజీలు పెట్రోలు, కూలీలు అన్ని కలిపి ఒక ఎకరాకు 1 లక్ష 50 వేల రూపాయలు వ్యవసాయానికి పెట్టుబడి అవుతుంది. ఈ లెక్కన ఒక క్వింటాల్ ఉల్లి 1200 రూపాయలు కొనుగోలు చేయమని చెప్పడం చంద్రబాబు యొక్క అజ్ఞానాన్ని నిదర్శనం అన్నారు ఏ పంటకు ఎంత పెట్టుబడుతుందో సరైన అవగాహన చంద్రబాబు నాయుడుకు లేదు ఆయనకు సలహాలు ఇచ్చే వ్యవసాయ అధికారులకు లేదా రెవెన్యూ అధికారులు కూడా లేదు . ఇప్పుడు మార్కెట్లో ఒక క్వింటాల్ 500 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. ధర గిట్టుబాటు కాక రైతులు ఉల్లి పంటను పశువులకు మేత కొరకు వదిలేస్తున్నారు. రోడ్లమీద పారబోస్తున్నారు కావున ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఒక క్వింటాల్ 3000 రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. వ్యాపా రస్తులు సిండికేట్ గా ఏర్పడి ధరలు తగ్గించి వేస్తున్నారు. ఒక క్విటల్ 500 రూపాయల ప్రకారం రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో మార్కెట్లు అమ్ముతున్నారు. స్థలం లేక సరైన గోడౌన్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయానికి తెచ్చిన పెట్టుబడి అప్పులు వడ్డీలు ఎక్కువ వుతున్నాయి కావున ఈ ప్రకారం రైతుకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వం ఈ విషయాలన్నీ కూడా గమనించి కూడా ఉల్లి రైతులను ఆదుకోవడం లేదు. కర్నూలు జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో ఉల్లి నిలువలు ఉన్నాయి. వీటి కొనడానికి వ్యాపారస్తులు ముందుకు రాక పోవడం బాధాకరం అన్నారు. ఉల్లి పంట ఎక్కువ రోజులు నిల్వ ఉండదని కావున ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు సిండికేట్ గా ఏర్పడిన వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.



## మనేకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ మృతి

**– నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, నాయకులు**

**ఆలూరు, ఆగస్టు29, ప్రభాతవార్త;** మండలంలోని మనేకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ యం.హనుమంతమ్మ(79) శుక్రవారం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. హను మంతమ్మకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమారుడు ఎం.రాజశేఖర్ టీడీపీ రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శిగా, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధిగా, క్లస్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.



**– కోట్ల సుజాతమ్మ పరామర్శ**

మనేకుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ యం.హనుమంతమ్మ మృతి చెందారన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ, కురువ జయరాం తనయుడు రఘు, కమ్మరచేడు మాజీ ఎంపీటీసీ మద్దిలేటి, దిబ్బనకల్లు సర్పంచ్ లక్ష్మన్న, టీడీపీ మండల కన్వీనర్ అశోక్, మాజీ ఎంపీటీసీ గోపాల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తనయుడు రాజ శేఖర్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. హనుమంతమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

## నేత్రదానం చేసి చీకటి జీవితాల్లో వెలుగునివ్వండి

**పాములపాడు రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త ః** నేత్రదానం చేసి చీకటి జీవితాల్లో వెలుగునివ్వాలని డాక్టర్ షేక్షావలి పిలుపునిచ్చారు. పాములపాడు మండలంలోని భానుముక్కల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ నంద్యాల వారి ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. కంటి వైద్యులు షేక్షావలి మాట్లాడుతూ నేత్రదానం చేసి ధన్యజీవులు కావాలన్నారు నేత్రదానం చేసే వారు ముందుగా కుటుంబ సభ్యులకు తెలియజేసి నేత్రదానం చేసిన వ్యక్తి చనిపోయినచో కుటుంబ సభ్యులు సమాచారాన్ని సంబంధిత ఐ బ్యాంకు తెలిపినచో ఐ బ్యాంకు వారి వచ్చి 6 గంటల సమయంలోనే చనిపోయిన వ్యక్తి కార్నియాను తీసుకొని ఐ బ్యాంకులో భద్రపరుస్తారని తెలిపారు. ముందుగా కార్నియా అవసరం ఉన్న వ్యక్తులు ఐ బ్యాంకులో ధరఖాస్తు చేసుకున్నవారికి కార్నియాను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిఒక్కరు నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేషుని నిమజ్జనం

**పాములపాడు, ఆగష్టు 29,ప్రభాతవార్త ః** పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామ సమీపంలోని తెలుగుగంగ కాల్వలో శుక్రవారం గణేషుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనిమజ్జనంలో ఆత్మకూరు టౌన్ నుండి 64 విగ్రహాలు, భానుముక్కల, కరివేన, ఎర్రగూడూరు గ్రామాల నుండి మొత్తం దాదాపు 70 విగ్రహాలు తెలుగుగంగ కాల్వలో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని వందలాది భక్తులు తెలుగుగంగ కాల్వ వద్ద గణేష్ నిమజ్జనాన్ని తిలకించారు. ఈకార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆత్మకూరు, పాములపాడు తహశీల్దార్, రత్నరాధిక, సుభద్రమ్మ, ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్, ఆత్మకూరు టౌన్, రూరల్ సిఐలు రాము, సురేష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు పోలీసు సిబ్బంది పర్యవేక్షించారు.



## గంగమ్మ ఒడిలోకి గణనాధుడు

**నందవరం, ఆగష్టు 29, ప్రభాతవార్తః** భక్తుల తన్మయత్వం, యువత ఉత్సాహం చిన్నారుల కేరింతలు మండలంలోని అన్ని గ్రామాల వాసులు జయ జయధ్వానాలతో గణనాధుని నిమజ్జనోత్సవం శుక్రవారం మండల వ్యాప్తంగా కన్నులపండువగా జరిగింది. మూడు రోజుల వినాయక పండుగను గ్రామంలో వీధి వీధిన సంబరాలు, రాత్రిళ్లల్లో భజనల మధ్య పండుగ వినాయక నిమజ్జనం రోజు మధ్యాహ్నం ప్రతివినాయక మండలి దగ్గర అన్నప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేశారు. నవరాత్రుల పాటు పూజలందుకు గణనాధుడికి నృత్యాలు, కోలాటాల మధ్య ఊరేగింపుతో నిమజ్జనానికి తరలించారు. బ్యాండ్ మేళాలలు, భాజభజంత్రీలు, సాంప్రదాయ నృత్యాలు వెరసి ఉంద్రాలయ్యను తల్లి గంగమ్మ ఒడికి గణనాధుడిని సాగనంపాయి. గణపతి బొప్పా మోరియా...ఆదా లడ్డూ ఛోరియా అంటూ భక్తులు హోరెత్తిన నినాదాలతో గణపయ్యకు ఘణమైన వీడ్కోలు పలికారు. గ్రామాల్లో భక్తులు భక్తి భావంతో పురవీధులను పులకరించేవిధంగా వినాయక సంబరాలు చేపట్టారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల తహశీల్దార్ కే శ్రీనివాసులు, పోలీసు బలగాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయి.



## వినాయకుని లడ్డుకు వేలంపాటలు

**ప్యాపిలి, ఆగస్టు29, ప్రభాతవార్త :** వినాయకచవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. వినాయక పందిళ్ళు వేసి వివిధ ఆకృతుల గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేసి మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడం అనవాయితీ. వినాయకచవితి ఉత్సవాలలో గణపతి లడ్డును దక్కించుకోవడం కోసం పోటీలు పడి వేలంపాటలో కొంతమంది దక్కించుకుంటారు. ప్యాపిలి పట్టణంలో బస్టాండ్ వెనుక బీసీ కాలనీలో శుక్రవారం వినాయక లడ్డు కోసం నిర్వహించిన వేలంపాటలో రూ 32000లకు హోంగార్డ్ నాగరాజు దంపతులు లడ్డును దక్కించుకొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రంగమ్మ, కళావతి, మధులక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పోతుదొడ్డి గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి దగ్గర ఫ్రేండ్స్ ఆద్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో శ్రీనివాసులుశెట్టి రూ11.700లకు లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక నిమజ్జనం.

**హాలహర్వి, ఆగస్టు29, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం, గూళ్యం, చింతకుంట, హాలహర్వి తదితర గ్రామాల్లో శుక్రవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతా భిషేకం, గణపతి పూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి పూలమాల, లడ్డు వేలం పాట నిర్వహించారు. స్వామివారికి మంగళహారతులు, కోలాట తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు చిందులు వేస్తూ వినాయక విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. బాపురంలోని ఎల్ఎల్‌సీ కాలువలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హాలహర్వి ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.




## ఉరి వేసుకుని భక్తుడు ఆత్మహత్య

**మంత్రాలయం, ఆగస్టు29, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఓ భక్తుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన రవి(50) స్థానికంగా ఉన్న న్యూ రెసిడెన్సీలో పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ బాత్ రూమ్‌లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## వైభవంగా సాగిన శ్రీ వినాయక నిమజ్జనం

**కోడుమూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో గత మూడు రోజుల నుంచి కొలువైన గణనాధులను శుక్రవారం వినాయక భక్త మండలి నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిమజ్జన కార్యక్రమాలను ముగించారు. పట్టణంలో పలు చోట్ల ఆశీనులైన శ్రీ వినాయక విగ్రహాలను ఉదయం నుంచి రాత్రి వరకు నిమజ్జన కార్యక్రమాలు ఎంతో కొలాహలంగా సాగాయి. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ వేడుకలను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలొచ్చారు. స్థానిక వినాయక ఘాట్‌లో జరిగిన నిమజ్జన కార్యక్రమాలు కన్నుల పండవలా జరిగాయి. ప్రశాంతంగా నిర్వహించేందుకు కోడుమూరు పోలీసులు గట్టి బందో బస్తును నిర్వహించారు.



## సాంఘిక సంక్షేమశాఖలో నాలుగవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

**తుగ్గలి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని సాంఘిక సంక్షేమశాఖలో విధులు నిర్వహిస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగులకు సీనియార్టీ జాబితా సిద్ధం చేసి పదోన్నతులు కల్పించాలని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, వర్కింగ్ ప్రసిడెంట్ జి.రాముడు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సోషల్ డిప్యూటి డైరెక్టర్ రాధికను కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు గత 15 సంవత్సరాలుగా ప్రజలకు, చిన్నారులకు మంచి సేవలు అంధిస్తున్నామని, భవిషత్తులో కూడ అదే విధంగా పనిచేస్తామని పదోన్నతులపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరినట్లు వారు తెలిపారు. దీనిపై డైరెక్టర్ సానుకూలంగా స్పంధించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి పరిష్కారిస్తామని, ప్రజలకు, పిల్లలకు మంచి సేవలు అంధించాలని ఆమె సూచించినట్లు వారు తెలిపారు. శివశంకర్‌నాయక్, ధనుంజయ, రాజు, మల్లేష్, శంకర్, మద్దిలేటి, నిఖిల్ పాల్గొన్నారు.



## తెలుగు భాష దినోత్సవం సంధర్భంగా చిత్రలేఖనం

**పత్తికొండ, ఆగష్టు 29, ప్రభాతవార్త :** తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు ప్రముఖ కవి గిడుగు వెంకట రామమూర్తి పంతులు జన్మదినోత్సవం సంధర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం పత్తికొండ మండల పరిధిలోని పులికొండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎం.మారుతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి పెరిగి నేర్చుకునే అంశాల పట్ల ఉత్సాహవంతులుగా ఉంటారని, చిత్రలేఖనంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినంధించారు.



## బైబై.. గణేశా..

**– మండలంలో ముగిసిన వినాయకచవితి వేడుకలు– ఘనంగా వినాయకుల నిమజ్జనోత్సవం**

**దేవనకొండ, ఆగస్టు29, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన వినాయకులు వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు విశేష పూజలందుకున్నారు. శుక్రవారం గణనాథులకు ప్రత్యేక పూజలు చేసి ట్రాక్టర్లు, ఆటోలలో నిమజ్జనానికి తరలించారు. వినాయకుల నిమజ్జనోత్సవంలో చిన్నారులు, పెద్దలు తప్పెట్లు, మేళతాళాల నడుమ చిందులు వేస్తూ గణనాథులను సాగనంపారు. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకఉఉడా సీఐ వంశీనాథ్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## బులోరో వాహనము డీ వ్యక్తి మృతి

**కోవెలకుంట్ల, ఆగస్టు29, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మండల పరదిలోని భీమునిపాడు ఎస్సి కాలనీ వద్ద బులోరో వాహనము మోటారు బైకును డీకొట్టడముతో గడ్డం.వీరేంద్ర(32) అనే మృతి చెందాడని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన గడ్డం బీమన్న కుమారు గడ్డం వీరేంద్ర(32) కోవెలకుంట్ల పట్టణంలోని గ్రామపంచాయితీ కాంప్లెక్సులో రూము అద్దెకు తీసుకుని మిసన్ కుట్టుకుంటున్నారు. ఈపరంపరలో అనునిత్యము రాత్రి స్వగ్రామమైన క్రిష్టిపాడు వెల్లి తిరిగి మరుసటి రోజు ఉదయం వచ్చేవాడు. అందులో బాగంగా శుక్రవారము ఉదయమే మోటారు బైకుపై వస్తుండగా బీమునిపాడు ఎసికాలనీ మలుపు వద్ద కోవెలకుంట్ల అళ్లగడ్డవైపు వెల్లు బులోరో వాహనము డీకొట్టింది. దీనితో వీరేంద్ర తీవ్రంగా గాయపడటముతో 108అంబెలున్సులో కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందడని యస్ఐ చెప్పారు. మృతుడితండ్రి బీమన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ చెప్పారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, బార్య ఉన్నారు.



## డెంగ్యూ జ్వరంతో బాలిక మృతి

**– శోకసంద్రంలో తల్లిదండ్రులు**

**మంత్రాలయం, ఆగస్టు29, ప్రభాతవార్త;** మండలంలోని పరమాన్‌దొడ్డితాండ గ్రామంలో ఓ బాలిక డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతి చెందింది. వివరాల మేరకు... గ్రామానికి చెందిన రాఘవేంద్ర, శైలజల కుమార్తె భానుశ్రీ(03) అనే బాలిక గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధ పడుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ డెంగ్యూ జ్వరం నివారణకు బాలికలు పలు ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించినట్లు పేర్కొన్నారు. లక్షలు ఖర్చు పెట్టుకున్నా తమ కుమార్తె కోలుకోలేకపోయిందని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. డెంగ్యూ జ్వరంతో మృతిచెందిన బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనం

**వెల్దుర్తి, ఆగస్టు29, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి మినహా అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం శుక్రవారం ఉత్సవకమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. పూజాకార్యక్రమాల అనంతరం భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు. వినాయక విగ్రహాలను మండపాల నుంచి కదిలించి ట్రాక్టర్‌లలో, ఆటోలలో మేళతాళాలు, డప్పుల మోత నడుమ ఆయా గ్రామాల్లోని పురవీధుల్లో భక్తులు ఊరేగింపు చేశారు. ఆయా గ్రామాల సమీపంలోని చెరువులు, వాగులలో వినాయకుల నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.



## వెల్దుర్తిలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి ఆయా పాఠశాలల్లో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. తెలుగుభాషా గురించి వారు విద్యార్థులకు వివరించారు. శ్రీవిద్యానికేతన్, శారదవిద్యానికేతన్, శ్రీ సత్యసాయి, శర్మాస్‌యుపి స్కూల్, పద్మవిద్యా వికాస్, అమరావతి పాఠశాల నిర్వాహకులు జి.రమణాచలం, జి.హరినాథ్, జలప్రతాప్, కాత్యాయినీ మేడం, రమణ యాదవ్, గఫూర్, రంగమ్మమేడం, దుర్గ, శిల్ప, బడెసాహెబ, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాముడు చేయి తాకనిదే ముందుకు కదలని వినాయకుడు

**ఆత్మకూరు, ఆగష్టు29, ప్రభాతవార్త :** సమయం అసన్నం అవుతుంది. వినాయకుడి నిమర్జనానికి ఊరేగింపుగా బయలు దేరేందుకు భక్తులు, అధికారులు ఎంతో మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. అయితే అరగంట సేపు ట్రాక్టర్‌లో వినాయక విగ్రహా కమిటి బృందం వినాయకుడిని నిమర్జనానికి తీసుకెళ్లేందుకు ముప్పు తిప్పలు పడుతున్న కట్టుకదలడం లేదు. ఒకవైపు సమయం అసన్నమవుతుంది. మరో వైపు ఉత్సవ కమిటి సభ్యులు పూజలు చేయాలంటూ అందులో నిమగ్నమైయారు. వినాయకుడిని రథం నుంచి ముందుకు కదలడం లేదు. విషయం తెలుసుకున్న రాముడు వెంటనే ట్రాక్టర్‌పైకి ఎక్కి కమిటిని పక్కకు జరిపి చేయి వేయగనే వెంటనే వినాయకుడు ట్రక్టర్‌లో ముందుకు వెళ్లాడు. దీంతో అక్కడ ఉన్న వారందరు రాముడు చేయి వేయనిదే నిమర్జన వేడుకలకు బయలు దేరని దేవుడు అని చర్చించుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న ఆత్మకూరు అర్బన్ సిఐ రాము రథంపైకి ఎక్కి వినాయకుడి విగ్రహాని తన చేతో పట్టుకోని ముందుకు కదలించడంతో వినాయకుడు అప్పుడు అక్కడ నెమ్మదిగా కూర్చున్నట్లు అయింది. ఈ విషయం వినాయకుడి భక్తాదులు, ప్రజలు, అందరు ఆచర్యానికి గురైయ్యారు. అర్బన్ సిఐ రాము పర్యవేక్షణలో ఊరేగింపుగా వినాయక విగ్రహాలను వరుస క్రమంలో నిమర్జనానికి తరలి వెళ్లారు.



## గోనెగండ్లలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**గోనెగండ్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు, యువకులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి నిమజ్జనం కోసం వినాయక విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. పలు వినాయక మండల పాల దగ్గర స్వామి వారి ప్రసాదం ను వేలం పాట నిర్వహించారు. పలు వీదుల్లో ఎర్పాటు చేసుకున్న విగ్రహాలను ఆటో, ట్రాక్టర్‌లలో పురవీదులగుండా ఊరేగించారు. చిన్నారులు పూర్ణకళశాలతో గణనాధున్ని భక్తి ప్రమత్తులతో సాగనంపారు. అంతకు ముందు వీవర్స్ కాలనీ మొయిన్ బజార్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండలి దగ్గర స్వామి వారి ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని సంతమార్కెట్, బీసీ కాలనీ, శివాలయం వీది, మొయిన్‌బాజర్, లక్ష్మీపేట, నాయిబ్రహ్మణ కాలనీ, కురువ వీది, రజక వీది, చింతలాముని స్వామిదేవాలయం దగ్గర స్వామి వారు, వీవర్స్ కాలనీలో ఎర్పాటు చేసిన విగ్రహాలను గణపతి బప్పా మోరియా అంటు నినాదాలు చేస్తు ఊరేగించారు. గాజులదిన్నె ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



## సంపూర్ణ అక్ష్యరాస్యతకు ఉల్లాస్ కార్యక్రమం

**గోనెగండ్ల, ఆగష్టు 29, ప్రభాతవార్త :** జిల్లాలో సంపూర్ణ అక్ష్యరాస్యత సాధించేందుకు గాను ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం వచ్చే నెల నుంచి ప్రారంభించినున్నదని. వయోజన విద్య జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సంపంగి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గోనెగండ్లలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండలంలోని డ్వాక్రా గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా గ్రూపులలో 3840 మంది నిరక్ష్యరాస్యులు ఉన్నారన్నారు. వీరికి పది మంది విద్య నేర్చుకునే వారికి ఒక భోధకుడిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 384 మంది భోధకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమం జిల్లాలో సెప్టెంబరు నెలలో ప్రారంభం అవుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అభ్యసకులకు డిజిటల్ లిటరసి, ఫైనాన్సియల్ లిగరసి, మరియూ ఫంక్షనల్ లిటరసి అంశాలపై తర్పీదు జరుగుతుందన్నారు. అభ్యాసకులు నేర్చుకున్న దానిపై మార్చి నెలలో పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో అనంతశయన, ఏపీఎం హేమలత, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫిసర్ ప్రతాఫ్, జాకీర్‌హుసేన్, డీఆర్‌డీఏ క్లస్టర్స్ కోఆర్డి నేటర్స్, వివోఏలు, వాలంటరీటీచర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక నిమజ్జనం

**ఆస్పరి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో కొలువైన వినాయకులు మూడు రోజుల పాటు ఘనంగా పండుగను జరుపుకున్నారు. శుక్రవారం అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం ముగిసింది. గ్రామా లలో వాడవాడలా సెట్ వేసి వినాయకులను ఏర్పాటు చేసుకున్నారు. వినాయక మండపాల వద్ద స్వామివార్లకు ప్రత్యేక వంటకాలతో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం బొజ్జగణపయ్యలు గ్రామ పురవీధుల గుండా డిజేలతో ఊరేగింపుగా నిమజ్జ నానికి తరలి వెళ్ళారు. అదే విధంగా మండల పరిధిలోని ఆస్పరి, తంగరడోన, చిన్నహోతూరు, జొహారాపురం, ములుగుంద, బిల్లేకల్లు, కారుమంచి, బినిగిరి, చిగలి, గ్రామాలలో కూడా నిమజ్జనం చేశారు.



## పగిడిరాయిలో వైభవంగా గణేష్ నిమజ్జనం

**తుగ్గలి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో వినాయక చవితి పండుగ సంధర్భంగా మండపాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను మూడు రోజులు ప్రత్యేక పూజలు అనంతరం శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అనంతరం నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యమ్రంతో ఏర్పాటు చేసిన డిజేలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ గౌరవవ సలహాదారుడు హనుమంతు మరి కొంత మంది స్తానికులతో కలిసి వినాయకుడుకి ప్రత్యేక పూజలలు చేశారు. అలాగే కొట్టాల వీధిలో దస్తగిరి కట్ట వద్ద స్తానికులతో కలిసి డీలర్ సుంకన్న ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు వేలం పాట నిర్వహించగా ఈ వేలం పాటలో జింకల బుడ్డ వెంకన్న మనువడు జింకల శ్రీనువాసులు రూ.70 వేలకు దక్కించుకున్నాడు, అలాగే ఉట్టిపాటను మూలింటి నాగేంద్ర రూ.9 వేలకు దిక్కించుకున్నాడు. వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో చింతా సురేష్

**కర్నూలు విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్తః** జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు శుక్రవారం విశాఖపట్నంలోని స్థానిక బై వ్యూ హోటల్‌లోని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి కోణిదేల పవన్‌కుమార్‌తో బేటి అయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరుగుతున్న జనసేన పార్టీ బలోపేతం, రాజకీయ పరిణామాలపై చింతా సురేష్‌బాబు పవన్ కళ్యాణ్‌కు వివరించారు.



## ఘణంగా జాతీ క్రీడా దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల, ఆగష్టు 29, ప్రభాతవార్త :** జాతీయ క్రీడాదినోత్సవము, తెలుగ బాష దినోత్సవమును పురస్కరించుకుని కలుగొట్ల ఉన్నతపాఠశాలలో ఎపియుయస్ అద్వర్యంలో ఉపాద్యాయులను శాలువ కప్పి సన్మానించారు. మండల పరిదిలోని కలుగొట్ల జిల్లా పరిషత్ పాఠశాల యందు యంఈఓ వెంటకసుబ్బయ్య, ఎపియుయస్‌మంల అద్యక్షరాలు అర్‌కృష్ణవేణి సారథ్యంలో శ్రీద్యాన్‌చంద్, మరియు గిడుగు రామూర్తి పంతులు చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించాచరు. పాఠశాల్లో ఉత్తమ సేవలు అందించిన సి.సుదాకరరెడ్డి, రేవనూరు పాఠశాల వ్యాయామ ఉపాద్యాయురాలు శశికళ లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమములో శ్రీనివాసులు ప్రసంగించారు.



## టి.కొట్టాల గ్రామంలో అగ్నిప్రమాదం

**: నాలుగు గేదెలకు తీవ్రగాయాలు**

**రుద్రవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండలంలోని టి.కొట్టాల గ్రామంలో గురువారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో 4గేదెలు తీవ్రంగా గాయపడ్డాయి. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతు ఈశ్వరయ్య ఇంటి ముందు పశువుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నారన్నారు. అందులో పశువుల మేత కోసం మచ్చును ఏర్పాటు చేసుకున్నారన్నారు. గేదెల కోసం గ్రాసం అందులో నిల్వ ఉంచగా గురువారం రాత్రి విద్యుదాఘాతం కారణంగా మంటలు వ్యాపించాయన్నారు. గేదెల అరుపులతో గ్రామస్తులు హుటాహుటిన రాగా మంటల తాకిడికి నాలుగు గేదెలు తీవ్రంగా గాయపడ్డాయన్నారు. గాయపడిన గేదెలకు గోపాలమిత్ర శ్రీనివాసులు వైద్యసేవలందించారు. సకాలంలో గ్రామస్తులు మంటలను పూర్తిగా ఆర్పివేశారన్నారు. ఈ ప్రమాదంలో రైతు సుమారు రూ.50వేల దాకా నష్టపోయారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**- తెలుగుభాషా పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తికి నివాళులు - ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి వేడుకలు**





**ఆదోనిలీగల్, ఆగస్టు29, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. కళాశాల తెలుగు విభాగం తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు. ప్రతిఒక్కరూ తెలుగు భాషపై పట్టు సాధించాలని, తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.అయ్యప్ప, డా.రంగనాథం, రామ్‌కిషన్, డా.పి.నరసింహులు, సంతోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

**- మిల్టన్ హైస్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం**

ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామ హైస్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ హెచ్.రమేష బాబు, ప్రిన్సిపాల్ బి.నాగరాజు మాట్లాడుతూ తెలుగు భాష ఒక భాష కాదని, ఇది మన సంస్కృతి, సంప్రదాయమని తెలియజేశారు. అలాగే మన తల్లిని మనం నేర్పిన మొదటి మాటలే ఈ తెలుగు పదాలు అని తెలియజేశారు. మన భాషను మనం గౌరవించాలనేది అందరి బాధ్యత అని తెలిపారు. తెలుగు భాషలో ఎంతోమంది గొప్ప కవులు ఉన్నారని, తిక్కన్న, ఎర్రన, పోతన, గురజాడ, శ్రీశ్రీ లాంటి వారు ప్రపంచానికి మన తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేశారన్నారు. గిడుగు రామ్మూర్తి సేవలు మరువలేనివని, ఆయన సేవలను కొనియాడారు. అలాగే హాకీలో రాణించి ఒలంపిక్స్ బంగారు పతకాన్ని సాధించిన గొప్ప క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుం దన్నారు. సీఈఓ వెంకటేష్, ఇన్‌చార్జి మేడం సుశీల, తెలుగు ఉపా ధ్యాయులు జయసింహా, లావణ్య, విజయలక్ష్మి, ఇబ్రహం పాల్గొన్నారు.

**- ఆర్ఆర్‌లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో..**

ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో హెచ్ఎం కె.రవి అధ్యక్షతన శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ తెలుగు ఉపాధ్యాయుడు ప్రహ్లాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం యొక్క విశిష్టత, ప్రాధాన్యత, గిడుగు రామ్మూర్తి చేసిన సేవల గురించి తెలియజేశారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు చెప్పారని గుర్తు చేశారు. ప్రతిఒక్కరూ తెలుగుభాషపై పట్టు సాధించాలని, తెలుగు భాష గొప్పతనాన్ని గుర్తుం చేసుకోవాలన్నారు. అలాగే మేజర్ ధ్యాన్‌చంద్ భారతదేశానికి హాకీలో ఏడు ఒలంపిక్ స్వర్ణ పతకాలను సాధించాడన్నారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం తెలుగు పండిట్ ప్రహ్లాదను, పీఈటీ రామకృష్ణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిడ్డరెడ్డి, వీరచంద్ర, హనుమంతు, బ్రహ్మానందరెడ్డి, నిర్మల, మహేశ్వరి, శ్రీరాములు, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక వార్షికోత్సవం



**ఆదోని, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలోని చిన్న మార్కెట్, మార్కండేయ గుడి సమీపంలో వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట 25వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారుల కోసం ప్రత్యేకంగా నృత్య పోటీలు నిర్వహించగా, అమ్మవారి వేషధారణలో చిన్న చిన్నపిల్లలు ఎంతో చక్కగా నృత్యం చేసి సందర్శకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, కాలనీవాసులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుక విజయవంతంగా సాగేందుకు కార్య నిర్వాహకులుగా నాగరాజు, నాగేష్, లక్ష్మన్న, నరసింహులు, వీరేష్ తో పాటు కాలనీవాసులు కృషి చేశారు. ప్రతీ ఏటా జరిగే ఈ ఉత్సవం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా, 25వ వార్షికోత్సవం కావడంతో మరింత విశేషంగా జరిగి ప్రాంతీయ ప్రజలకు ఆనందాన్ని కలిగించింది.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**నందికొట్కూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** పట్టణంలోని నారాయణ పాఠశాలలో జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం మరియు తెలుగు బాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ధ్యాన్ చంద్, గిడుగు రాంమూర్తిల విశిష్టతను తెలిపుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతకున్నారు.ప్రిన్సిపల్ ఆర్.మాధవి,సిబ్బంది పాల్గొన్నారు.

## కోటి రూపాయలకు కూరగాయల మార్కెట్ వేలం పాట



**ఆస్పరి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** వేలం పాటదారుల ఆధిపత్య పోరు కారణంగా ఈ ఏడాది పంచాయితీకి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరిందని చెప్పవచ్చు. శుక్రవారం పాత పంచాయితీ కార్యాలయం ఆవరణంలో కూరగాయల మార్కెట్ వేలం పాటలను సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన ఎంపిడివో గీతా వాణి, ఈఓఆర్డీ విజయభాను, పంచాయితీ కార్యదర్శిల ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. మొత్తం 9 మంది వేలం పాటదారులు రూ.2లక్షలు డిపాజిట్, రూ.5లక్షలకు సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించి 9 మంది వేలం పాటలో పోటాపోటిగా తలపడ్డారు. చివరికి మహబూబ్‌బాష కోటి రూపాయాలకు వేలం పాటపాడి దక్కించుకున్నాడు. దీంతో పంచాయితీకి ఆదాయం బాగా పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే రూ.35 లక్షలు ఆదాయం పెరిగింది. వేలం పాట దక్కించుకున్న కాంట్రాక్టర్ నెలలోపు డబ్బులు చెల్లించాలని అధికారులు తెలిపారు. లేని పక్షంలో రీ టెండర్ నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ గంగాధర్, ఎస్సై నరసింహులు ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు నిర్వహించారు. జిల్లా కేడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, కట్టెల లక్ష్మినారాయణ,గుడిసు మహానంది, మసాలా ప్రకాష్, అరవిందు,మేకల రంగనాథ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రుద్రవరంలో ప్రశాంత వాతావరణంలో ఘనంగా గణనాథుని నిమజ్జన వేడుకలు



**రుద్రవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త :** రుద్రవరం మండలంలో వినాయకచవితి పండుగను పురస్కరించుకుని పండుగకు ముగింపు పలుకుతూ మూడవరోజు గణనాథుల నిమజ్జనం శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. సుమారు 116 మండపాల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం అనేది కేవలం విగ్రహాన్ని నీటిలో కలపడం మాత్రమే కాదు, ఇది ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యతలతో కూడిన ఒక విశిష్టమైన పండుగ. వినాయక నిమిజ్జనం హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఘట్టం. నిమజ్జనం అనంతరం భక్తులకోసం అన్నప్రసాద వితరణ చేశారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ఎస్ఐ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో పటిష్టబందోబస్తు ఏర్పాటుచేసి ప్రజలు ప్రశాంత వాతావరణంలో విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకునేలా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## మంత్రి బీసీ జానార్ధన్‌రెడ్డి కొలిమిగుండ్లకు రాక

**కొలిమిగుండ్ల, ఆగష్టు 29, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల హామిలైన సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటూ స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు కూటమి ప్రభుత్వం ఆగష్టు 15న చేపట్టిన ఉచిత బస్సు పథకం ద్విగ్విజయంగా అమలవుతున్న సందర్భాని న్న పురస్కరించుకొని మహిళా సోదరిమణులతో కలిసి కొలిమిగుండ్లలోని ఆర్టీసి బస్టాండ్ నుండి రాంకో వారు నిర్మించి ఫంక్షన్‌హాల్ వరకు విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి నేడు ఉదయం 9 గంటలకు కొలిమిగుండ్ల మండల కేంద్రానికి వస్తున్నట్లు మండల టిడిపి కార్యాలయం వారు తెలిపారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం

**కొలిమిగుండ్ల, ఆగష్టు 29, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మూడురోజులు గణనాధునికి పూజలు నిర్వహించి శుక్రవారం డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈకార్యక్రమంలో కొలిమిగుండ్ల సిఐ గ్రామాలలో పర్యటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేవిధంగా కృషిచేశారు.

## గంగమ్మ ఒడిలోకి చేరుకున్న గణనాధుడు

**ఉయ్యాలవాడ, ఆగష్టు 29, ప్రభాతవార్తః** ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్న 21 గ్రామాల్లో కొలువుదీరిన వినాయకులకు గత మూడు రోజులు గ్రామస్తులంతా కలిసి ఎంతో నిష్టతో పూజలు చేయడం జరిగింది. దేవుళ్ళల్లో అతి ముఖ్యమైన దేవుడు వినాయకుడు. ఏ పూజ జరిపించినా ముందుగా వినాయకునికే పూజలు జరిపించడం అనవాయితీగా వస్తుంది. ప్రజలు చేసిన పాపాలను కాపాడతాడని వారి నమ్మకం. చివరి రోజు మేళతాళాలతో భక్తిశ్రద్దలతో గ్రామాల్లో ప్రతి వీధి తిప్పుతూ చిన్నపెద్ద మహిళలు అనే తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ వినాయకున్ని నిమజ్జనం చేయడం జరిగింది. నిమజ్జనంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌వారి సహకారంతో వినాయకునికి గ్రామస్థులు నిమజ్జనం చేశారు. ఇందుకు సహకరించిన ఉయ్యాలవాడ ఎస్ఐ రామిరెడ్డికిగ్రామస్తులంతా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## పేదింటిలో మెరిసిన కుసుమం..అమీర్‌బాష..

**- పిజిటీలో రాష్ట్రంలో 2వ ర్యాంకు, జోన్‌లో మొదటి ర్యాంకు..**
**- డీఎస్సీ ఎస్ఎలో జిల్లా 4వ ర్యాంకు.. - టీజీటీ ఇంగ్లీసులో జిల్లా 14వ ర్యాంకు..**



**కోసిగి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** "చదువుకు పేదిరికం అడ్డురాదు.. పట్టుదలతో చదువులానుకున్న వ్యక్తికి అట్టే సరస్వతి కటాక్షం సమకురుతుంది..దీంతో ఎంత పేదరికంలో ఉన్నప్పటికి అక్షర జ్ఞానిగా కొనసాగే అవకాశం ఉంది.. అలాగే ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో పిజిటిలో రాష్ట్రంలోనే రెండో ర్యాంకును సాధించి రాయలసీమ జోన్‌లో మొదటి ర్యాంకు సాధించి ఉద్యోగం సంపాదించిన అమీర్ బాషాను పలువురు విద్యావేత్తలు అభినందిస్తున్నారు"..

మంత్రాలయం నియోజకవర్గంలోని సుంకేశ్వరీ గ్రామానికి చెందిన షహీనా బేగం అనే మహిళా కూలీ పనులు చేసుకుంటూ తన కుమారుడైన అమీర్ బాషాను చదివించింది.. ప్రాదమిక విద్యను సుంకేశ్వరీ గ్రామంలో చదువుతున్న సమయంలోనే ఈయనలోని ప్రతిభను గుర్తించి కొంత మంది కోసిగిలోని మౌంట్‌కార్మెల్ పాఠశాలలో పదోవ తరగతి వరకు చదివించారు.. అక్కడి నుండి ఇంటర్మీడియెట్‌ను అనంతపురం జిల్లా కొడిగెనహళ్లిలో ఎపి రెసిడెన్షియల్‌లో చదివి అనంతపురంలో డిగ్రీ చేసి నలంద కళాశాలలో బియిడి చేసి జిల్లాలోనే ప్రధమ స్థానంలో మార్కులను పొందడం జరిగింది.. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీలో ఎస్ఏ ఇంగ్లీసులో 83.97 మార్కులతో జిల్లా స్థాయిలో 4వ ర్యాంకును సంపాదించుకుని అలాగే టిజిటి ఇంగ్లీసులో 79.47 మార్కులతో 14వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు.. అంతేకాక పిజిటిలో 85.5 మార్కులతో స్టేట్ రెండో ర్యాంకుతో పాటు రాయలసీమ జోన్-4లో మొదటి స్థానం సంపాదించుకుని తన ప్రతిభను చాటుకున్నాడు..ప్రతిభ అనేది ఒకరి సొత్తు కాదని నిరూపించుకున్నాడు అమీర్ బాష.. అయితే బాషా ఎంతటి పేదరికంలో ఉన్నా తన తండ్రి మహ్మద్ హనీఫ్ చనిపోయినా తల్లి షహీనా బేగం కష్టపడి తన కుమారుడిని చదివించి ఉన్నత స్థానంలో నిలిపింది.. ఈయన సాధించిన ఈ ప్రతిభకు గ్రామస్తులు అమీర్‌బాషాను అభినందిస్తున్నారు.. అలాగే నియోజకవర్గంలోని విద్యవేత్తలు అమీర్ ప్రతిభను కొనియాడారు.

## ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలి

**- ఎస్ఐ శివాంజల్**




**మంత్రాలయం, ఆగస్టు29, ప్రభాతవార్త;** ప్రతిఒక్క విద్యార్థి క్రీడల్లో రాణించాలని మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మంత్రాలయం పట్టణంలోని శ్రీవైష్ణవి హైస్కూల్‌లో స్పోర్ట్స్ డే, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎస్ఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తెలుగుభాషను గౌరవించాలని, తెలుగు భాషపై పట్టు సాధించాలన్నారు. అనంతరం మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు వచ్చే స్పామ్ మెసేజ్‌లు, కాల్స్‌కు స్పందించవద్దన్నారు. తెలియని ఏపీకే ఫైల్స్‌ను క్లిక్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 22 నుండి నవరాత్రి ఉత్సవాలు..ఈవో



**మహానంది, ఆగష్టు 29, ప్రభాతవార్తః** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ఆశ్వయుజ శుద్దపాద్యమి వచ్చే నెల 22వ తేది నుండి అశ్వయుజ శుద్ధదశమి అక్టోబరు 2 వరకు జరగబోయే దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయ పండితులు అర్చకులతో కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరెడ్డి శు క్రవారం సమావేశం నిర్వహించారు. వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శంకరయ్య, ప్రకాశం శర్మ, ఏఈవో మధు, సూపరింటెండెంట్‌లు శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్యలతో కలిసి జరిపిన ఈ సమావేశంలో ఉత్సవాల నిర్వహణ అలంకారాలు, పూజలు మొదలగు వాటిని గత సంవత్సరం కంటే వైభవంగా జరపాలని దాతల సహకారం తీసుకోవాలని ఉత్సవాల్లో సమయపాలనతో అన్ని జరపాలని దాతలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని ఈవో అదేశించారు.

## నిమజ్జన భక్తుల స్నానము కోసం గ్రామ పంచాయితీ ప్రత్యేక ఏర్పాట్లు





**కోవెలకుంట్ల, ఆగష్టు 29, ప్రభాతవార్త :** వినాయక నిమజ్జనము కొరకు కోవెలకుంట్ల గ్రామపంచాయితీ ఈఓ ప్రకాశ్‌నాయుడు కుందూ నది ఒడ్డున భక్తుల స్నానము కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. సెప్టెంబరు 1వ తేది అదివారము వినాయక నిమజ్జన కార్యక్రమము నిర్వహించనున్నారు. అయితే కుందూ ఉగ్రరూపములో పారుతుంది. దీనితో భక్తులు విగ్రహాల నిమజ్జనముతో పాటు నదిలో స్నానమునకు వెళ్లి మునిగి పోయే ప్రమాదము ఉండటముతోఈఓ ప్రకాశ్‌నాయుడు ముందుచూపుతో ట్రాక్టరు సహాయంతో నదిలోకి మోటారు అమర్చి పైప్‌ఫిట్టింగ్ ద్వారా నీటిని బయటకువర్షము కురిసే విదముగా ఏర్పాటు చేయించారు.దీనితో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అయన చెప్పారు.

## బషీర్‌బాగ్ అమరవీరుల పోరాట స్పూర్తిని కొనసాగిద్దాం




**నంద్యాల టెక్కె, 29 ఆగస్టు, ప్రభాతవార్త :** విద్యుత్తు చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన బషీర్‌బాష ఉద్యమంలో అశువులబాసిన అమరవీరుల పోరాట స్పూర్తిని కొనసాగిద్దామని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం.శంకర్ పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని మీనాక్షి సెంటర్‌లోని ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం యూనియన్ కార్యాలయ ఆవరణంలో పోలీసు కాల్పుల్లో మృతిచెందిన విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డివిజన్ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం పెంచిన విద్యుత్తు చార్జీల భారాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఇంతవరకు తగ్గించలేదన్నారు. అంతేకాకుండా ట్రూ అప్ చార్జీలు, సా మ్రర్ట్ మీటర్ల పేరుతో విద్యుత్తు సంస్కరణలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తోందని అలాగే కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించేందుకు విద్యుత్తు సంస్థను ప్రైవేటీకరించేందుకు కుట్రలు పన్నతోందని విమర్శించారు. గతంలో విద్యుత్తు చార్జీల పెంపు భారాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘటనను గుర్తుంచుకోవాలని లేని పక్షంలో బషీర్‌బాగ్ పోరాట స్పూర్తితో అన్ని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాంబాబు, ఆటో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో తెలుగుబాషా దినోత్సవ వేడుకలు



**కర్నూలు విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్తః** భారత హాకి క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా శుక్రవారం కర్నూలు పట్టణం మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షత తెలుగు భాషా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్కూల్ ఏజిఎం అన్వర్ బాషా ముఖ్యంగా హాజరయి తెలుగు భాష విశిష్టతలను వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్సా అని శ్రీకృష్ణ దేవరాయలు చెప్పిన మాటలు విద్యార్థులు గుర్తుచేసుకోవాలని ప్రతి ఒక్కరు తెలుగు భాషను గౌరవించి ప్రజల్లో భాషా చైతన్యాన్ని పెంపొందించాలన్నారు. అతిథి గిడుగు వెంకట రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధలు పాల్గొన్నారు.

## వినాయకచవితి ఉత్సవాలకు రూ.15 వేలు విరాళం



**సంజామల, ఆగష్టు 29, ప్రభాతవార్తః** సంజామల పట్టణంలో వినాయకచవితి ఉత్సవాలకు రూ.15 వేలు విరాళం ఇచ్చిన టిడిపి యువ నాయకుడు, అడ్వకేట్ గాలే సాహేబ్ అల్లి హుస్సేన్ గ్రామాల్లో జరిగే ప్రతి పండుగను కులాలకు అతీతంగా జరుపుకోవాలని గణేష్ ఉత్సవంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని అల్లి హుస్సేన్ యువతకు పిలుపునిచ్చారు. గణనాధుల ఆశీస్సులు బనగానపల్లె నియోజకవర్గ ప్రజల మీద ఎల్లప్పుడు ఉండాలని ఈసంవత్సరం వర్షాలు పడి రైతుల ఇంటిలో ధాన్యం సిరులొలుకాలని, రైతులు ఎప్పుడు ఆనందంగా ఉండాలని అల్లి హుస్సేన్ కోరుకున్నారు. ఈకార్యక్రమంలో సంజామల గ్రామం సాలేపేట యువత పాల్గొన్నారు.

## త్వరలోనే అన్ని గ్రామాలకు యూరియాను అందుబాటులో ఉంచుతాం

**: మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**



**హొళగుంద, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుంద తో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు రైతు సేవ కేంద్రంలో యూరియాను అందుబాటులో ఉంచుతామని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని హెబ్బటం పెద్దగోనెహాల్ రైతు సేవా కేంద్రం మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అధ్వర్యంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది గురు స్వామి రాజేశ్వరి లు గ్రామ రైతులకు ఒక్కో గ్రామం కు 280 బ్యాగుల యూరియాను మొత్తం 560 బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు రైతన్నలు ఎవరు కూడా ఆధర్యపడద్దని త్వరలోనే అన్ని గ్రామాలకు యూరియాను అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లున్నారు

## తెలుగుభాషా మూలమని గుర్తుంచుకోవాలి

**- డిఎస్పీ ప్రమోద్**



**ఆళ్లగడ్డ, ఆగష్టు 29, ప్రభాతవార్తః** నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్లభాషా అవసరమే కానీ తెలుగుభాషా మూలమని గుర్తుంచుకోవాలని, తెలుగు భాషా వల్ల మన సంస్కృతిని కాపాడినవారము అవుతాం. తెలుగుభాషాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి వీర రాఘవయ్య ఆధ్వర్యంలో తెలుగుబాషా దినోత్సవం, అలాగే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమానికి ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ ముఖ్య అతిథులుగా హాజరయి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడల వల్ల విద్యార్థుల్లో నిబద్ధత, క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తి, ఆరోగ్యం కలుగుతుందన్నారు. తెలుగు వ్యవహారిక పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి పంతులు జీవిత చరిత్ర, అలాదగే హాకీ క్రీడారంగంలో బంగారుల పతకాలతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడాస్ఫూర్తి మార్గదర్శక అని తెలిపారు. అనంతరం వీర రాఘవయ్య మాట్లాడుతూ ఆళ్లగడ్డను చదువుల గడ్డతో పాటు క్రీడారంగంలో కూడ జాతీయస్థాయిలో ఖ్యాతీ నింపాలని ఆయన తెలిపారు. అనంతరం తెలుగుభాషా పండితులు, క్రీడా పండితులను ఘనంగా సన్మానించి క్రీడారంగంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా

**- ట్రాఫిక్ సీఐ మహమ్మద్ గౌస్ - ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ గౌస్**



**ఆదోనిలీగల్, ఆగస్టు29, ప్రభాతవార్త;** ఆదోని పట్టణ ట్రాఫిక్ నియంత్రణలో తమవంతుగా కృషి చేస్తానని నూతన ట్రాఫిక్ సీఐ మహమ్మద్‌గౌస్ పేర్కొన్నారు. ఇక్కడ ట్రాఫిక్ సీఐగా పనిచేసిన గంటా సుబ్బారావు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన ట్రాఫిక్ సీఐగా టి.మహమ్మద్‌గౌస్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ప్రభాతవార్తతో ట్రాఫిక్ సీఐ మాట్లాడారు. పట్టణ ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన రోడ్లు కీలకమైనవని, రోడ్లకు ఇరువైపులా దుకాణాల ముందు వాహనాల పార్కింగ్ చేయడంలో అంతరాయం కలిగించకూడదన్నారు. ప్రధాన రోడ్లు మున్సిపల్, పండిట్ నెహ్రూ తదితర సర్కిళ్లలో రోడ్లు బిజీగా ఉంటాయని, ప్రజలు సహకరించి పట్టణ ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడాలన్నారు. ప్రమాదాల నివారణ కూడా మనందరి బాధ్యత అని తెలిపారు. మనిషి ప్రాణం దేవుడిచ్చిన గొప్ప వరమన్నారు. అతివేగం ప్రమాదకరమని సూచించారు.

## నేడు కప్పట్రాళ్లకు ఐపీఎస్ అధికారి ఆకె రవికృష్ణ రాక

**దేవనకొండ, ఆగస్టు29, ప్రభాతవార్త;** మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో మెగా డీఎస్సీ-2025లో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సన్మాన కార్యక్రమాన్ని శనివారం గ్రామంలోని కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు సె ట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ బి.నారాయణ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కప్పట్రాళ్ల గ్రామ దత్తపుత్రుడు ఐపీఎస్ అధికారి, ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ పాల్గొంటారన్నారు. సన్మాన కార్యక్రమం ఉదయం 10;30 గంటలకు ఉంటుందన్నారు.

## గూడూరు బార్ మద్యం అమ్మకాలకు నమోదు కాని ధరఖాస్తులు

**- ధరఖాస్తుల కోసం ఫలించని ఎక్సైజ్ అధికారుల ప్రయత్నాలు**

**కోడుమూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17వ తేది నుంచి బార్లలో మద్యం అమ్మకాల లైసెన్స్‌లకు ధరఖాస్తుల నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లైసన్స్‌ల కాల పరిమితిని మూడేళ్ల పాటు సూచిస్తూ బార్ల మద్యం వ్యాపారాల నుంచి ధరఖాస్తులను కోరింది. వీటికి ఈ నెల 30వ తేదిన కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో లాటరీ డిప్ ద్వారా బార్ లైసెన్స్ దారులను ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గూడూరు బార్‌కు శుక్రవారం సాయంత్రం గడువు సమయం దాటినా ఒక్క ధరఖాస్తు నమోదు కాలేదు. ఇక్కడి బార్‌కు ప్రభుత్వ ఏటా రూ.35 లక్షలు,ప్రాస్సెసింగ్ ఫిజు కింద పదివేల రూపాయలు, ధరఖాస్తుకు రూ.5 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే.గూడూరు బార్ అమ్మకాల లైసెన్స్‌ల ధరఖాస్తులకు ప్రభుత్వం సూచించిన సమయానికి నిర్వాహకుల నుంచి ఒక్క ధరఖాస్తు రాలేదని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ ముదుములగుర్తి మంజుల తెలిపారు. ఈ విషయంపై తాను జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఉత్తర్వులు ఎమైన వస్తే తిరిగి బార్‌కు ధరఖాస్తులను ఆహ్వానిస్తామని తెలిపారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**: డా.కె.వేణుగోపాల్, సీఈఓ, సెట్విూరు**
**కర్నూలు ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఓర్వకల్లు లో సైబర్ క్రైమ్ నేరాలు, మత్తు పదార్థాలు దుష్పరిణామాలు మొదలగు అంశాలపై జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్విూరు ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్విూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ ప్రపంచం నిరంతరం కొత్త టెక్నాలజీలతో అభివృద్ధి చెందుతూ, డిజిటల్ టెక్నాలజీ తో పని చేసే స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్నెట్, వాట్స్ ఆప్, పేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ మొదలగు సోషల్ మీడియా మొదలగునవి మన ధైనందిక కార్యక్రమాలలో భాగం అనునవి సాధారణం అయిపోయాయని, అలాగే ఫోన్ నంబర్లను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేసుకుని ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు లావాదేవీలు చేస్తూ ప్రతిఒక్కరు సైబర్ ప్రపంచంలో జీవిస్తున్నామన్నారు. ఈ డిజిటల్ టెక్నాలజీ ని ఉప యోగించి కొంతమంది సైబర్ నేరాలకు పాల్పడుతూ బ్యాంకు కె.వై.సి ల పేరు తో ఫోన్లు చేసి, బ్యాంకు అధికారులుగా ఫోన్లు చేయడం బ్యాంకు ఖాతాలలో నగదును తస్కరించడం, బ్యాంకు కె.వై.సి గడువు ముగిసిందని అప్ డేట్ చేసుకోవడానికి లింకు ను క్లిక్ చేయండి అని నకిలీ యస్.యం.యస్ లు, ఈ మెయిల్ లు పంపడం జరుగుతుంది కాబట్టి తెలియని ఫోన్ నంబర్లను లిఫ్ట్ చేయడం కానీ వాటి నుంచి వచ్చిన లింకులను క్లిక్ చేయరాదని అన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సోమశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో అమ్మాయిలు, మహిళల ను పరిచయాలు పెంచుకొని వారి వ్యక్తిగత వివరాలను సేకరించడం, చిత్రాలను, వీడియోలను, ఫోటోలను తీసుకొని వారి ఫోటోలను, వీడియోలను మార్ఫింగ్ చేసి వాటిని బహిర్గతం చేస్తామని బ్లాక్ మెయిల్ చేసి నగదు వసూలు చేయడం, శారీరకంగా లొంగదీసుకోవడం, డ్రగ్స్ రవాణా మొదలగు అసాంఘీక కార్య కలాపాలకు వాహకులుగా మార్చుకొనడం జరుగుతుందని, అనుమానాస్పద ఫోన్లు వచ్చిన, నకిలీ యస్.యం.యస్ లు, ఈ మెయిల్ లు వచ్చిన భయపడకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు సైబర్ క్రైమ్ నేరాల హెల్ప్ లైన్ 1930, నేషనల్ పోలీస్ హెల్ప్ లైన్ 112 కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు. ఓర్వకల్ ఎంపిడిఓ శ్రీనివాసులుగారు మాట్లాడుతూ ఈ మధ్య క్రొత్తగా సైబర్ అరెస్ట్ అంటే సైబర్ క్రైమ్ పోలీసు అధికారిగా కూడా ఫోన్లు చేసి మీ కుటుంబ సభ్యులు డ్రగ్స్ తో దొరికారాని భయపెట్టి నగదు వసూలు చేయడం .కూడా జరుగుచున్నది. అలాగే ఈ సైబర్ నేరాలలో మీకు లక్కీ డ్రా లో గెలుపొందారని, మీకు పెద్ద కంపెనీలో ఉద్యోగం వచ్చిందని మీరు వాటిని పొందాలంటే కొంత నగదు పంపాలని నగదు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి స్థిమితంగా అలోచించి సందర్భానుచితంగా పెద్దలతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గురువయ్య శెట్టి , కళాశాల అధ్యాపకులు, సెట్విూరు సిబ్బంది శ్ర కళా నిదీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రేమగిరి మాత చర్చి.. సిల్వర్ జూబ్లీ వేడుకలు..!

**: ఈనెల 30న ఘనంగా వేడుకలు**
**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
కర్నూలు నగర శివారులలో ని ప్రేమగిరి చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చర్చి గురువు రాజశేఖర్ తెలిపారు. క్రైస్తవ క్యాథలిక్ కర్నూలు డయాసిస్ పరిధిలోని మిలిటరీ కాలనీలో ఉన్న ప్రేమగిరి చర్చ్ గడిచిన 25 సంవత్సరాలుగాప్రజలకు సేవలందించింద న్నారు. ప్రార్థనలే కాక ప్రజలకు వివిధ రకాలుగా సేవలు అందించినట్లు చర్చి నిర్వాహకులు వివరించారు. ఈ చర్చి 2000 సంవత్సరం లో ప్రారంభము అయింది. ఈ చర్చి ని అప్పటి కర్నూలు డయాసిస్ భిషప్ కీర్తిశేషులు ఘన గోరంట్ల జ్వానేష్ ప్రారంభించారు. అప్పటినుంచి ఈ చర్చిలో ఎన్నో అద్భుత కార్యక్రమాలు జరిగినట్లు వివరించారు. 2025 ఆగస్టు 30 శనివారం రోజు సాయంత్రం నుంచి 25 వసంత ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు ప్రస్తుత కర్నూల్ బిషప్ గోరంట్ల జ్వానేష్ ముఖ్య అతిథులు విచేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని, అందరూ ప్రేమతో ఈ కార్యక్రమాన్ని రావలసిందిగా విచారణ గురువు రాజశేఖర్, మిలిటరీ కాలనీ, భూపాల్ నగర్ గ్రామస్తులు, విచారణ పెద్దలు కోరారు.



# అక్రమార్కులు.. క్వార్టర్స్ ఖాళీ చేయాలి

**: వచ్చే నెల ఏడవ తేదీ వరకు గడువు**
**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
నగరం లోని ఏ.బి,సి క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు వచ్చే నెల ఏడవ తేదీ లోపు ఖాళీ చేయాలని జిల్లా యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఏబీసీ క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్ లో ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఏ,బీ,సీ క్యాంపుల్లోని ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు సెప్టెంబర్ 7వ తేదీ లోపు ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరించారు.. ఖాళీ చేయని పక్షంలో రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులతో కూడిన బృందం ద్వారా ఖాళీ చేయించడం జరుగుతుందని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.

# గొడం పాయింట్ ను తనిఖీ. సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్



**ఆదోని రూరల్ ఆగస్టు 29 ప్రభాతవార్త :**
ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ శుక్రవారం ఆదోని పట్టణం లోని పౌర సరఫరాల గొడం పాయింట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గారు గొదంలో ఉన్న రేషన్ నిల్వలు, రికార్డుల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... రేషన్ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా, పూర్తిస్థాయి పారదర్శకతతో వ్యవహరించాలని సంబంధిత రెవెన్యూ అధికారులు కృషి చేయాలి. లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా, సమయానికి రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఉప తహశీల్దారు రవీంద్ర రెడ్డి, పౌరసరఫరాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3 వ రోజు వినాయక నిమజ్జన ఉత్సవ కార్యక్రమాలు

**: భద్రతా చర్యలు చేపట్టిన కర్నూలు పోలీసులు.**
**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలో మూడవరోజు వినాయక నిమజ్జనోత్సవం కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి జిల్లాలోని పలు ప్రాంతాల్లో మూడవరోజు నిమజ్జనం ఉత్సవాలు నిర్వహించారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా 2,757 విగ్రహాలు ( ఆయా సబ్ డివిజన్ లలో కర్నూల్ 612, ఆదోని 143, ఎమ్మిగనూరు 832, పత్తికొండ 1170) నిమజ్జనం జరిగే ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించామన్నారు. నిమజ్జనం ప్రాంతాలకు చిన్నపిల్లలు, వృద్దులను దూరంగా ఉంచే విధంగా గణేష్ ఉత్సవ నిర్వహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే స్థానిక పోలీసుస్టేషన్ లో గాని డయల్ 100 లేదా డయల్ 112 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

# తెలుగు భాష అభివృద్ధికి కృషి చేద్దాం



**కర్నూలు, ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:**
తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కీ. శే . గిడుగు వేంకట రామమూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో వారి చిత్రపటానికి డిఆర్వో వెంకట నారాయణమ్మ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ శ్రీ గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు గారు 1863వ సంవత్సరం ఆగస్టు 29వ తేదిన శ్రీకాకుళం జిల్లాలో జన్మించడం జరిగిందని, తెలుగు భాషకు చేసిన సేవలకు గుర్తుగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. గిడుగు రామ్మూర్తి గారు "వ్యవహారిక తెలుగు"కు నాంది పలికిన మహనీయులు, తెలుగు భాషా అభివృద్ధికి అపూర్వమైన సేవలు అందించారని గుర్తుచేశారు.కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పద్మభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్ 120వ జయంతి వేడుకలు

**కర్నూలు, ఆస్పటల్ ఆగస్టు 29: ప్రభాతవార్త :**



పద్మభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్ 120వ జయంతి సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి. భూపతిరావు, సాయి ఇన్‌ఛార్జ్ కార్తికేయన్‌తో కలిసి ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన క్రీడారంగంలో చేసిన విశేష సేవలను క్రీడాకారులకు వివరించారు. క్రీడా ప్రాముఖ్యతను గుర్తుంచుకొని కృషి చేయాలని క్రీడాకారులచే ప్రతిజ్ఞ చేయించారు.

# బనగానపల్లెలో ఘనంగా వినాయకచవితి వేడుకలు

**– గ్రామ గ్రామాన సంబరంగా చవితిఉత్సవాలు**
**– తొలి పూజల్లో ఆర్అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లె, ఆగష్టు 29, ప్రభాతవార్తః**
హిందువుల అతిముఖ్యమైన పండుగల్లో వినాయక చవితి ఒకటి. తొలిపూజలందుకునే గణనాయకుని శ్రీవినాయక చవితి పండుగ వేడుకలను బనగానపల్లె పట్టణంలో మండపాల్లో గ్రామ గ్రామాన అత్యంత వేడుకగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని బొజ్జగణపయ్య కొలువైన ఆలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు పోటేత్తారు. విఘ్నేశ్వరుడికి పూజలు చేసి తమకున్న విఘ్నాలన్ని తొలగిపోవాలని మొక్కుకున్నారు. గ్రామ గ్రామాన వాడ వాడాల వెలసిన మండపాల్లో గణనాధులను ప్రతిష్టించి ప్రజలు పూజలు చేశారు. బనగానపల్లె మండలంలోని అన్ని గ్రామాల్లో ఎక్కడ చూసిన గణేష్ పండుగ సందడే కనిపించింది. పట్టణంలో అన్నిప్రధాన ప్రాంతాల్లో మండపాల్లో విగ్రహాలను ఏర్పాటుచేశారు. మండపాలను ప్రత్యేకంగా అలంకరించి గణపతి విగ్రహాన్ని కూర్చొబెట్టి వేదమంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ళల్లో వినాయక ప్రతిమలకు ప్రజలు పూజలుచేశారు. వినాయకచవితి పండుగ వచ్చిదంటే పిల్లలకు సంబరమే అందుకే చిన్నారులు తమకు ఇష్టమైన పండుగను సంతోషంగా జరుపుకున్నారు. బనగానపల్లె పట్టణంలో సుమారు 50 ప్రాంతాల్లో వినాయక మండపాలు ఏర్పాటుచేసి గణేష్ విగ్రహాలను కూర్చొబెట్టి ఉదయం ప్రత్యేక పూజ చేశారు. ఈ ఏడాది ప్లాస్టిక్ ప్లాస్టర్ అఫ్ వారిస్ట్ వాడకం తగ్గించాలని పిలుపు నేపథ్యంలో అధిక శాతం మట్టి వినాయక విగ్రహాలనే మండపాల్లో కొలువు ఉంచి ఆర్అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి స్థానిక కూరగాయాల మార్కెట్, నాయి బ్రహ్మణ వీధిలోని నాగులకట్ట వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ఉదయాన్నే తొలి పూజలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి జయమ్మలు తమ స్వగృహంలో గణనాయకున్ని కొలువుంచి శ్రద్ధభక్తులతో పూజలు చేశారు. పట్టణంలోని పాఠశాల మైదానంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన గణనాయకుని మండపంలో కొలువైన గణేషునికి వైసీపీ నియోజకవర్గ నాయకుడు కాటసాని ప్రసాద్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. సాయంత్రం మండపాల వద్ద గణనాయకులను భక్తులను పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అయా మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అల్పాహారం, బోజనాలు ఏర్పాటు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం..

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్..**
**కర్నూలు కార్పొరేషన్. ఆగస్టు29. ప్రభాతవార్త :**
ప్రతి శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమంనగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందడుగులు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో "ఓపెన్ ఫోరం" కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పౌరులు ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై అర్జీలు సమర్పించారు. పలువురు సందేహాలను వ్యక్తం చేయగా, కమిషనర్ నివృత్తి చేశారు. కొన్ని సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని పౌరులు కూడా కమిషనర్ దృష్టికి తీసుకోరాగ, అక్కడిక్కడే పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులను కారణాలు అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు "ఓపెన్ ఫోరం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్రజల్లో తలెత్తుతున్న సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కరించడమే ఈ ఫోరం ముఖ్య ఉద్దేశమన్నారు. పౌరులకు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి చెప్పవచ్చన్నారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రజలు చెప్పాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను వెంటనే ఆదేశిస్తున్నానని తెలిపారు.



నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో మరింత పారదర్శకత పెంపుదలకు దోహదపడతాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు వేగవంతమైన సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిపిపి బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ,ఇనస్పెక్టర్, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ చెంతకు..గణపయ్య..!

**– ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు..**
**కోసిగి, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
మూడు రోజులుగా పూజలందుకుంటున్న గణనాధులు ఇక బై బై వచ్చే సంవత్సరం కలుద్దామంటూ శుక్రవారం నిమజ్జనానికి గంగమ్మ చెంతకు తరలడంతో కోసిగిలో సందడి నెలకొంది..నిమజ్జనం సందర్భంగా పలు ప్రాంతాల్లో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేసారు.. ప్రత్యేక అలంకరణలో ట్రాక్టర్‌పై ఉంచి మేళ తాళాలు, బాణా సంచా, డప్పు వాయిద్యాల నడుమ యువకుల కేరింతలతో గణపతి నిమజ్జనోత్సవాలను కోలాహలంగా నిర్వహించారు..ముందుగా మహిళలు భారీ సంఖ్యలో చేరి గణపతికి పూజలు చేసి హారతులను పట్టారు..ఈ సందర్భంగా దుర్గా నగర్, సిద్దప్పపాలెం దుర్గమ్మగుడి వద్ద, ఆంజనేయస్వామి దేవాలయంలో కొండనగేరి, కట్లగేరి, తదితర ప్రాంతాల్లోని వినాయకుడిని అత్యంత భక్తి పారవశ్యంతో తుంగభద్ర నదికి తరలించారు..దీంతో గ్రామంలో సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు..అలాగే మండలంలోని అగసనూరు, జంపాపురం, చిన్నభూంపల్లి, ఐరన్‌గల్ గ్రామాల్లో కూడా గణపతిని నిమజ్జనం చేసారు. అనంతరం తుంగభద్ర నదిలో కొంతమంది, బెలగల్ చెరువులో మరి కొంతమంది వినాయకుడిని నిమజ్జనం చేసి తమ ముడుపులు చెల్లించుకున్నారు.

**వినాయకుడి లడ్డు వేలం:** మూడు రోజులుగా అత్యంత భక్తితో కొలిచిన వినాయకుడిని నిమజ్జనం చేసే సందర్భంగా గణపతి చేతిలో ఉంచిన కేజిన్నర లడ్డును వేలం వేశారు..ఇందులో భాగంగా దుర్గనగర్ వినాయక మండలి ఆధ్వర్యంలో వేసిన లడ్డు వేలంను దుర్గమ్మ కాలనీకి చెందిన తిక్కస్వామి అనే భక్తుడు రూ.8116లకు కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నాడు..గతంలో రెండు సార్లు హానీ కంప్యూటర్‌కుచెందిన నాగేంద్రకుమార్ ఈ లడ్డును కైవసం చేసుకున్నాడు..కాగా ఈ సారి జరిగిన వేలం పాటలో తిక్కస్వామి వేలంలో ఈ లడ్డునుపొందాడు.. ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డు వేలాలలను వేశారు..



**వినాయక నిమజ్జనానికి భారీ పోలీసు బందోబస్తు:** కోసిగిలో జరుగుతున్న వినాయక నిమజ్జనంకు సంబందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కోసిగి సిఐమంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐలు హనుమంత్‌రెడ్డి, సతీష్ కుమార్, ఏఎస్ఐలు తిరుమల నాయక్, హెడ్ కానిస్టేబుల్స్, పోలీసులతోభారీ బందోబస్తును ఏర్పాటు చేసారు.. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరుకుండా ఉండేందుకు నిమజ్జన ఊరేగింపులోడిజే లాంటి భారీ శబ్దంతో కూడిన పరికరాను వాడుకోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.. దీంతో వినాయక నిమజ్జనం చాలా సింపుల్‌గా శాంతియుతంగా జరిగిందని చెప్పవచ్చు..

# అభిమాని రాజేశ్వరి పట్ల మెగాస్టార్ చిరంజీవి ఆత్మీయ స్పందన



**ఆదోని ఆగస్టు 29 ప్రభాతవార్త :**
మహోన్నతమైన వ్యక్తిత్వం, యెనలేని సేవాతత్వంతో కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవత్వాన్ని చాటారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని పట్టణానికి చెందిన చిరంజీవి వీరాభిమాని రాజేశ్వరి, మెగాస్టార్ ని కలవాలనే కలతో సైకిల్‌పై హైదరాబాద్ కు సాహసోపేత ప్రయాణం మొదలుపెట్టారు. ఎన్నో శారీరక, మానసిక సవాళ్లు ఎదురైనా చిరంజీవిపై వున్న అపారమైన అభిమానమే ఆమెను విజయవంతంగా ముందుకు నడిపించింది. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి, రాజేశ్వరిని హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. ఆమె అంకితభావానికి, తనను చేరుకోవడానికి చేసిన కృషికి చలించిపోయిన చిరు, ఒక చిరస్మరణీయ జ్ఞాపకాన్ని ఇచ్చారు. ఆ సందర్భంలో రాజేశ్వరి, మెగాస్టార్ కి రాఖీ కట్టగా, ఆమెకు ఆశీస్సులు అందించి అందమైన సాంప్రదాయ చీరను బహుమతిగా ఇచ్చారు.ఈ సమావేశంలో ప్రధాన ఘట్టం చిరంజీవి తన మానవతా విలువలను చాటిన విధానం. రాజేశ్వరి పిల్లల విద్య కోసం, వారి భవిష్యత్ లో వెలుగునింపడం కోసం పూర్తి స్థాయి ఆర్థిక సహాయం అందించనున్నట్లు హామీ ఇచ్చారు చిరు. తన అభిమానులను కేవలం అభిమానులుగానే కాక, కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరొక ఉదాహరణగా నిలిచింది. సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా చిరంజీవి మెగాస్టార్ అని చాటి చెప్పింది.



# పోలీసు బందోబస్తు మధ్య ముగిసిన వినాయక నిమజ్జనాలు



**చిప్పగిరి, ఆగస్ట్, 29, ప్రభాతవార్త :**
మండలంలో శుక్రవారం గణేష్ నిమజ్జనాలు పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించారు. చిప్పగిరి ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో, గుమ్మనూరు, చిప్పగిరి, బెల్డోన, రామదుర్గం, కుందన గుర్తి, తదితర సమస్యాత్మక గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో ప్రజలకు ఆయా గ్రామస్తులకు అవగాహన కల్పించి ఐకమత్యంతో కలిసి మెలిసి గొడవలు అల్లర్లు లేకుండా నిమజ్జనాలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. గణేష్ నిమజ్జనాల ముందు చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు స్వయాన దగ్గరుండి సిబ్బందితో కలిసి నిమజ్జనాలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎస్ఐ చర్యలతో మండల ప్రజలు ఎస్ఐ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మండల ప్రజలు విలేకరులతో మాట్లాడుతూ చిప్పగిరి ఎస్సై పనితీరుతో గ్రామాల్లో సాంఘిక కార్యకలాపాలు తగ్గి ప్రజలు ప్రశాంత జీవనం కొనసాగిస్తున్నారని దీంతో పోలీస్ శాఖకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని నిమజ్జన కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవజాత శిశువుల సంరక్షణ అవగాహన



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 29 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల హిమాలయ వెల్‌నెస్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నవజాత శిశువుల సంరక్షణ అవగాహన కార్యక్రమానికి నిర్వహించారు. నవజాత శిశువులను సంరక్షించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెడెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మరియు కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శాంతికల. నవజాత శిశువుల సంరక్షణా గురించి నర్సింగ్ ట్యూటర్స్ మరియు ఫిమేల్ మరియు మెయిల్ ట్రైనింగ్ సిబ్బంది ఆసుపత్రి సిబ్బందితో అవగాహన సదస్సు ను నిర్వహించారు. కార్యక్రమంలో సోమీ మెడ్ వైజరీ సొసైటీ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ప్రతినిధి, ప్రకాష్ అమ్మ , పీడియాట్రిక్ హెచ్వోడి డా.విజయనంద్ బాబు, గైనిక్ హెచ్ ఓ డి, డా.సావిత్రి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్, మంజుల రాణి, నర్సింగ్ కళాశాల ట్యూటర్స్ మరియు నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ**



**కర్నూలు కార్పొరేషన్. ఆగస్టు29. ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో అవసరమైన మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ ఆదేశించారు. శుక్రవారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 9 మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పైకప్పులపై వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య తనిఖీదారులకు సూచించారు. అలాగే హోర్డింగుల నాణ్యత, స్థితిగతులను పట్టణ ప్రణాళిక విభాగం క్రమం తప్పకుండా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.అన్ని మున్సిపల్ షాపుల్లో పైకప్పులు, బయట గోడలు మరియు అవసరమైన మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని అదనపు కమిషనర్ స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్.ఓ. జునైద్, ఆర్.ఐ. రాజు, తిప్పన్న, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.